keratam.in www.digital.keratam.in

కెరటం

మంగళవారం, 03 జనవరి 2023 పేజీలు 08

## కాంట్రాక్ట్ కార్మిక సమస్యలపై చర్చించాలి

- రేపు కలకత్తాలో జరిగే 11వేజ్ బోర్డు సమావేశం
- కార్మికుల పక్షాన జేబీసీసీఐ సంఘాలు మాట్లాడాలి
- సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియూ) డిమాండ్
- కొత్తగూడెంలోని డిపార్ట్‌మెంట్‌లలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

2

# సజావుగా ఉత్తర ద్వార దర్శనం

- మంగళ వాయిద్యాలు వేదగోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం
- ఉత్తర ద్వార దర్శనం ఘట్టాన్ని తిలకించిన ప్రముఖులు, అశేష భక్తజనం
- శ్రీ సీతారామచంద్ర స్వామి కరుణ కటాక్షాలు మనందరిపై ఉండాలి
- అధికారుల అందరి సమన్వయంతో దిగ్విజయంగా పూజా క్రతువు పూర్తి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ ,భద్రాచలం ఆర్డీవో, ఇతర శాఖల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వలన ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం సజావుగా పూర్తయిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఉదయం భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళ వాయిద్యాలు వేదగోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరికీ కనువిందు చేసిందని అన్నారు. స్వామివారిని ఉదయం 5.1 గంటల నుంచి 5.11 గంటల వరకు వినతా సుత వాహన కీర్తన నాదస్వరం చేశారని, 5.11 గంటల నుంచి 5.21 గంటల వరకు ఆరాధన శ్రీరామ ష డక్చరి మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చననీ నిర్వహించి, 5.30 గంటల నుంచి 5.40 గంటల వరకు స్థానా చార్యులచే ద్వారా దర్శన ప్రాశస్తం చెప్పిన తరువాత ,108 వత్తులతో హారతినిస్తూ శరణాగతి గద్య విన్నపం చేసిన అనంతరం 6 గంటలకు అదిగో కోదండపాణి కీర్తనతో వైకుంఠ ద్వారం నుంచి శ్రీ స్వామివారి ఉత్తపన జరిపి ఆ తర్వాత భక్తులకు స్వామివారి మూల వరుల దర్శనం



కల్పించారని అన్నారు. ఆ తర్వాత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు దగ్గర ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులతో పాటు జడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, ఎస్పీ వినీత్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య దంపతులు, ఉత్తర ద్వార దర్శనం ఘట్టాన్ని తిలకించారని అన్నారు. ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ద్వార దర్శనమునకు ప్రజలు భక్తి భావంతో జిల్లా నుండి గాక ఇతర రాష్ట్రాల నుండి వచ్చారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి సౌకర్యాలు కల్పించామని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారని, ముఖ్యంగా రెవెన్యూ, రక్షణ శాఖ, ప్రభుత్వ ఉద్యోగులు వారి సిబ్బంది కృషివలన ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముక్కోటి ఉత్సవాలు ఘనంగా జరిపి పూర్తి చేశారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం భక్తులను కట్టడి చేయడం జరిగిందని భక్తులు కూడా సహకరించారని అలాగే త్వరలో రాబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి ,పట్టాభిషేకం జరుపుకుందామని దానికి శ్రీ సీతారామచంద్ర స్వామి కరుణ కటాక్షాలు మనందరిపై ఉండాలని ఆ దేవదేవుడిని మనసారా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్ రాజ్, దేవస్థానం ఈవో శివాజీ, భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి ,భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఇతర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మిక సమస్యలపై చర్చించాలి

- రేపు కలకత్తాలో జరిగే 11వేజ్ బోర్డు సమావేశం
- కార్మికుల పక్షాన జేబీసీసీఐ సంఘాలు మాట్లాడాలి
- సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియూ) డిమాండ్
- కొత్తగూడెంలోని డిపార్ట్‌మెంట్‌లలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు



**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

కలకత్తాలో జరిగే 11వ వేజ్ బోర్డు సమావేశంలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించాలని కోరుతూ సోమవారం కొత్తగూడెంలోని డిపార్ట్మెంట్లో బంగ్లాస్, బాబుక్యాంపు తదితరత డిపార్ట్‌మెట్లలో డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియూ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పి.సతీష్ మాట్లాడుతూ కలకత్తాలో జరిగే 11వ వేజ్ బోర్డులో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా జేబీసీసీఐ సంఘాలు మాట్లాడాలని, వేతన ఒప్పందం చేసే విధంగా 11వ వేజ్ బోర్డులో ఒత్తిడి తేవాలని అన్నారు. సింగరేణిలో సుమారు 30 వేల మంది కార్మికులు తమ విధులు వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గతంలో జరిగిన వెజ్ బోర్డు సమావేశాల ముందు కాంటాక్ట్ కార్మికులు ఇఫ్టూ ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని, జేబీసీసీ సంఘాలు గాని ఏజ్ బోర్డ్ యాజమాన్యం అని పట్టించుకున్న పరిస్థితి లేదని ఇప్పటికైనా యాజమాన్యం, జేబీసీసీఐ సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేసే విధంగా చర్చించి ఒక వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలల క్రితం జరిగిన సమ్మెలో కార్మికులు 18 రోజుల వేతనం కోల్పోయినప్పటికీ సింగరేణి యాజమాన్యం గాని, ఒప్పందం చేసిన సంఘాలు గాని నోరు మెదపకుండా కార్మికులకు ఇస్తామన్న ఒప్పందాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయ, ఇప్పటికైనా చేసుకున్న ఒప్పందాల్ని తక్షణమే కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడు రోజులు నిరసన బ్యాడ్జీలు ధరించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కమిటీ సభ్యులు యం.రాజశేఖర్, కె.శంకర్, నాగమ్మ, రాధ, కార్మికులు నిర్మల, శారధ, సుజాత, రాజు, శ్రావన్. శ్రీను, వెంకటెశ్వర్లు. రోజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

**సన్మానించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ**

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు, డిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య జన్మదిన వేడుకలు భద్రాచలంలోని వారి క్యాంపు కార్యాలయం నందు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏడవల్లి వీరయ్యకి పూలమాల వేసి శాల్వతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేపించి వీరయ్యకి తీనిపించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు అనేకం జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు ఆయువు ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం/పాల్వంచ పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంతోటీ పాల్, జిల్లా మాజీ యస్సీ సెల్ అధ్యక్షులు గిన్నారపు నాగేందర్, కొత్తగూడెం/పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చారి, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి సత్యనారాయణ, కొండ వెంకన్న గౌడ్, రామ్ నాయక్ తదితరులు పాల్గొనీ వీరయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.





## తునికాకు బోనస్ అమలుకు సిద్ధం కండి

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్**

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

తునికాకు బోనస్ అమలుకు సిద్ధం కావాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ తెలిపారు. భద్రాచలంలో కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో టిఏజిఎస్ రాష్ట్ర సహా కార్యదర్శి బందర్ రవికుమార్ మాట్లాడారు. తునికాకు బోనస్ జనవరి ఫిబ్రవరి నెలలో అటవీ శాఖ అధికారులు తొలి కాపు బోనస్ ఎవరెవరికి ఎంతెంత రావాలో లెక్కలు వెంటనే రెడీ చేసి సిద్ధంగా ఉంచాలని తర తరాలుగా సాగుచేసే భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని లేదంటే టి ఏ జి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు కోరింది ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సమావేశం భద్రాచలంలో జరిగింది తునికాకు బోనస్ ఒక్కొక్క కుటుంబానికి 10,000 మొదలుకొని 50 వేలు వరకు వచ్చే అవకాశం ఉందని ఇది ఏడు సంవత్సరాలకు సంబంధించిందని టీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ గుర్తు చేశారు అందుకోసం ఈరోజు కరపత్రాలను ఆవిష్కరించింది ప్రతి గూడానికి ప్రతి కుటుంబానికి ఈ కరపత్రాన్ని చేర్చడం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వాన్ని కల్పించాలని టిఐజిఎస్ జిల్లా కమిటీ భావించింది ఈ సమావేశంలో జిల్లా నాయకులు కారం పుల్లయ్య, సరియం కోటేశ్వరరావు, సున్నం గంగా, కోలా ప్రవీణ్, అపక రంగయ్య, మచ్చా పుల్లయ్య కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు



# బీఎస్పీతోనే రాజ్యాంగ
# పరిరక్షణ సాధ్యం

- రాజ్యాంగం ద్వారానే ప్రజలందరికీ సమాన హక్కు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- బహుజన పెయింటర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
- కమిటీ జిల్లా అధ్యక్షుడుగా కుంపటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మల్లంపల్లి తిరుపతి రాయుడు



**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

బీఎస్పీతోనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమని, రాజ్యాంగం ద్వారానే ప్రజలందరికీ సమాన హక్కు ఉంటుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని హెడ్ ఆఫీసు వద్ద గల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ హాల్ నందు జరిగిన బహుజన పెయింటర్స్ యూనియన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగం ద్వారానే ప్రజలందరికీ సమాన హక్కు,రిజర్వేషన్ హక్కు, ఓటు హక్కు సాధ్యమైందని గుర్తుచేశారు. దేశంలో రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కూడా రాజ్యంగం ద్వారానే సాధ్యమైందని రాజ్యాంగాన్ని కాపాడాలంటే బీఎస్పీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా బహుజన పెయింటర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడుగా కుంపటి నాగరాజు, ఉపాధ్యక్షుడుగా మదాసు ఓంకార్, ప్రధాన కార్యదర్శిగా మల్లంపల్లి తిరుపతి రాయుడు, కోశాధికారిగా ఆముదాల భరత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు,పులి శ్రీనివాస్,పగవాల సునీల్ కుమార్, రాయరాకుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి హెడ్ ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**



సింగరేణి హెడ్ ఆఫీస్ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలకు ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఓపి అండ్ 'పా') ముఖ్య అతిధిగా, విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, విచ్చేసి కేక్ కట్ చేసి సింగరేణీయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కార్మికులు వారి కుటుంబసభ్యులదరూ సుభిక్షంగా ఉండాలని, అడ్డంకులను అధిగమించి సంస్థ అభివృద్ధికై పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన సంవత్సర కాలెండర్ ను ఆవిష్కరించారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె. బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం పర్సనల్ ఆర్‌సి,ఐఆర్ అండ్ పిఎం ఏ. ఆనందరావు, ఎస్‌ఓ టు డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ శశిధరరావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.హనుమంతరావు, ఏజిఎం పర్సనల్‌లు కవితనాయుడు, బిఆర్ దీక్షితులు, డిజిఎం పర్సనల్‌లు కె.శ్రీనివాసరావు ధన్ పాల్ శ్రీనివాస్, జివి కిరణ్ కుమార్, ఏజేఎం మురళీధర రావు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, వెల్ఫేర్, ఐఆర్, పిఎం, ఆర్‌సి, ఈఆర్‌పి, ఏటిబి, సిపిఆర్‌ఎంఎస్, డైరెక్టర్ (పా) ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుంచి ఔట్సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మె

- 22 నెలలుగా వేతనాలు లేక అవస్థలు
- స్పందించని ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల, అధికారులు
- గత్యంతరం లేకనే సమ్మెబాట
- హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) పిలుపు



**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాల అనుబంధ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ యందు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు జనవరి మూడో తేదీ నుండి నిరవధిక సమ్మెను చేపట్టనున్నారు. తమకు రావలసిన 22 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, లేనియెడల డిసెంబర్ 28వ తేదీ తర్వాత ఏ రోజు నుండైనా తాము సమ్మె చేస్తామని డిసెంబర్ 13వ తేదీన అధికారులకు నోటీసు అందజేశారు. అయినప్పటికీ అధికారుల వైపు నుంచి ప్రభుత్వం వైపు నుంచి వేతనాలు చెల్లించుటకు ఎటువంటి నిర్దిష్టమైన పరిష్కారాన్ని చూపక్పోవడం వలన జనవరి మూడో తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, ఏ.హిరాలాల్ తెలిపారు. సోమవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు 22 నెలలుగా వేతనాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. వేతనాల సమస్యను పలుమార్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం చేత సమ్మె చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. 22 నెలలుగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకోవడం లేదా అని సిఐటియు నాయకులు ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు, మంత్రులకు జీతాలు సకాలంలో చెల్లించటానికి ప్రభుత్వం దగ్గర ఉన్న డబ్బులు కార్మికులకు వేతనాలు చెల్లించటానికి ఎందుకు లేవని ప్రశ్నించారు. ఔట్సోర్సింగ్ కార్మికుల కంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు పేదవాళ్లని సిఐటియు ప్రశ్నించింది. తక్షణం బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల డైలీ వేజ్ వర్కర్లు కూడా నిరవధిక సమ్మె చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు నాగరాజు, డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కే లక్ష్మి, సుభద్ర, శ్రీను, భద్రమ్మ, ఎస్ లక్ష్మి, జయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం జిఎం జక్కం రమేశ్ కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ హాజరు అయినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా కొత్తగూడెం ఏరియాలోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, కాంట్రాక్టు కార్మికులకు, యూనియన్ నాయకులకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2023 సంవత్సరములో అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా సింగరేణి మేనేజ్మెంట్ ఆరోగ్య పరిరక్షణ విషయంలో చాలా ఇంపార్టెన్స్ ఇస్తుందని, మన ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ ప్రతి ఒక్క కార్మికుని ఆరోగ్యానికి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడడం లేదు అని తెలియజేసినారు. ప్రతి ఒక్క కార్మికుడు వారి కుటుంబ సబ్యులు ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించి తగిన జాగ్రతలు వహించాలని తెలియజేసినారు. ట్రీట్మెంట్ విషయంలో సింగరేణి కల్పించే అవకాశాన్ని వినియోగించు



కోవాలని తెలియజేసినారు. కార్మికుడు ఆరోగ్యంగా ఉండడం కోల్ ప్రొడక్షన్‌కు కూడా సహాయ పడుతుందని, కొత్తగూడెం ఏరియా ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు డిసెంబర్ 2022 నెలలో 14, 31, 371 టన్నుల కోల్ డిస్పాచ్ చేసి కొత్త రికార్డు నెల కొప్పుమని, ఇది ఎంతో సాంతోషదాయకమని, దీనికి ముఖ్య భూమిక జేవిఆర్ఓసిన-2 ఉద్యోగస్తులు, కిస్టారమ్ ఉద్యోగస్తులు పోషించినారు. జికెఓసి లో ఉత్పత్తి ఫిబ్రవరి నుండి స్టార్ట్ అవుతుందని వారికి కూడా ఈ అవకాశం వస్తుందని అప్పుడు ఇంకా రికార్డు లు సాధించే అవకాశం ఉందని తెలియజేసినారు. ఈ డిసెంబర్ నెలలో 300 రేకులు డిస్పాచ్ చేసి కొత్తగూడెం ఏరియా చరిత్రనే తిరగ రాసిందని, ఇది కూడా రికార్డు అని తెలియజేసినారు. ఈ రికార్డు నెలకొల్పడంలో భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను మరియు అదికారులను అభినంధించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం జక్కం రమేశ్, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సిఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ బుడగమ్ రామకృష్ణ, ఎస్ఓ టు జిఎం నారాయణ రావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏజిఎం (సివిల్) సూర్యనారాయణ, ఏజెంట్ బూర రవీందర్, జికెఓసిక పిఓ రమేశ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కోటిరెడ్డి, డిజిఎంలు సామ్యూల్ సుధాకర్, రాజ శేఖర్, యోహన్, సదానందం, క్వాలిటి మేనేజర్ మదన్ మోహన్, అడిషినల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ డి. కిరన్ బాబు, మేనేజర్ ఐటి శేషాశ్రీ, ఎస్ఈ(ఈ అండ్ ఎం) పర్చేస్ బుల్లి మాధవ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణా రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య, శ్రీనివాస్, డి.వై.ఎస్.ఈ.(ఐఈ) కె.రాధానాగభూషణం, సీనియర్ పిఓ లు మజ్జి మురలి, జి.సుధాకర్, అన్నీ యూనియన్ నాయకులు, సేవా కో ఆర్డినేటర్ సాగర్ అధికారులు, జి.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## సింగరేణి సంస్థ క్యాలెండర్

# బహుముఖ ప్రగతికి దర్పణం

### సింగరేణి భవన్‌లో సంస్థ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణలో జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి, సంక్షేమానికి, సేవలకు దర్పణంగా సింగరేణి వార్షిక క్యాలెండర్ -2023 ను రూపొందించడం జరిగిందని, దీనిని సింగరేణి లోని ప్రతి ఉద్యోగికి పంపిణీ చేస్తున్నామని జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎం.సురేశ్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం ఉదయం సింగరేణి నూతన క్యాలెండర్ను ఆవిష్కరించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండేళ్లుగా క్యాలెండర్ను ప్రచురించలేదని, అయితే గత నెలలో ఈ నిబంధనలను సడలించి క్యాలెండర్ల ప్రచురణకు కేంద్రం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశానుసారం అతి తక్కువ సమయంలోనే సింగరేణి ప్రగతి, సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాల చిత్రాలను పొందుపరుస్తూ క్యాలెండర్లను రూపొందించడం జరిగిందన్నారు. క్యాలెండర్ను ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్న జీఎం(మార్కెటింగ్) కె.సూర్యనారాయణ, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్.వి.రాజశేఖరరావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి తదితరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## డైరెక్టర్ (ఓపి అండ్ పా) కు జన్మదిన శుభాకాంక్షలు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, జిఎం పర్సనల్ ఐఆర్పిఎం ఏ.ఆనందరావు ఆధ్వర్యంలో డైరెక్టర్ ఓపి అండ్ పా ఎస్.చంద్రశేఖర్ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం ఈ అండ్ ఎం ఓసిపి వైజికె మూర్తి, ఎస్సి,ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం లైసన్ ఆఫీసర్ మాల కొండయ్య, సాయికృష్ణ, మురళి తదీతరులు పాల్గొన్నారు.





## రాములోరి సేవలో పాల్గొన్న కొల్లు పద్మ దంపతులు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం రాములవారిని ఉత్తరద్వార దర్శనం చేసుకుని పల్లకీలో ఊరేగుతున్న స్వాముల వారి సేవలో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ మాట్లాడుతూ తమ జన్మ దన్యమైనదని, ఉత్తరద్వార దర్శనం చేసుకోవడమే ఎక్కువ అలాంటిది భద్రాచలంలో వాడ వాడల్లో ఊరేగుతున్న స్వామి వారి పల్లకి మోసే అద్రుష్టం కలగడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారితో పాటు ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ, పద్మ దర్శనం చేసుకుని గుడిలో దీపాలు వెలిగించి స్వామి వారి ఆశీర్వచనాలు స్వీకరించారు.



## పోట్ల ఆధ్వర్యంలో

# గడపగడపకు కాంగ్రెస్

## 22వ వార్డులో సమస్యలు తెలుసుకుంటూ సాగిన యాత్ర

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం తెలంగాణ గణేష్ టెంపుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 22వ వార్డులో ఎస్కే అబ్దుల్ సలాం, డాక్టర్ ఎం.డి ఆఫీస్, ఎస్.కె శమిమ్మ ఆధ్వర్యంలో గదపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమై వారు చెప్తున్న సమస్యలను వింటు ఎలాంటి పాలన అందిస్తే వారి సమస్యలు తొలగుతాయని అనే ఉద్దేశంతో ఈ యాత్ర ప్రారంభమైందని టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి కుటుంబాలపై ఎటువంటి



ప్రభావితమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నా రని మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరావు ప్రజలకు విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ గౌస్, జిల్లా ఓబిసి నాయకులు అల్లాడి నరసింహారావు, గరీంపేట ఎంపీటీసీ కసానబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, రుక్సానా, ఎస్.కె యాకూబ్, అవిద, సాయి, షరీఫ్, అల్లి విల్సన్, తదితరులు పాల్గొన్నారు





## వీరన్న కుటుంబాన్ని

# ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

పాల్వంచలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ వీరన్న, అతని భార్య మృతిచెందడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. ప్రమాదఘటనను తెలుసుకున్న ఆయన సోమవారం మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చుంచుపల్లి మండలం, గాంధీకాలనీకి చెందిన ఆటో డ్రైవర్, అతని భార్య రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందడంతో ఇరువురు పిల్లలు అనాదనలయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు మానవీయ కోణంలో వీరన్న పిల్లలను ఆదుకోవాలని, ప్రభుత్వం నుంచి రూ.పది



లక్షల పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేదరబస్తి, 16వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ పోశాలు ఉపేంద్రమ్మ (70) అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. ఆమె మృతిపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు నానుభూతి ప్రకటించారు. నివాళలర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, ఎ.కె.ఫహీమ్, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీను తదితరులు ఉన్నారు.




## కోర్ట్ క్యాలెండరు ఆవిష్కరించిన రాంప్రసాద్ రావు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

ప్రముఖ న్యాయవాది డా.మద్ది శ్రీనివాసరెడ్డి అచ్చు వేయించిన కోర్ట్ క్యాలెండరు-2023ను కొత్తగూడెం జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రావు మాట్లాడుతూ, ఈ క్యాలెండరు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని క్రింది కోర్ట్లకు, జిల్లా కోర్ట్లకు, తెలంగాణ హైకోర్టుకు, ట్రిబ్యునల్స్‌కు, లేబర్ కోర్టులకు ఉపయోగపడుతుందని, న్యాయవాదులు, కోర్ట్ ఉద్యోగులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియన్ ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, సంయుక్త కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, గ్రంధాలయ కార్యదర్శి ఆర్తి మక్కడ్, మహిళ ప్రతినిధి గాదే సునంద, పబ్లిక్ ప్రాసీక్యూటర్ పోసాని రాధా కృష్ణామూర్తి, సీనియర్ న్యాయ వాదులు లక్కినేని సత్యనారాయణ, పసుపులేటి శ్రీనివాస్, జిల్లా అర్.టి.సి. న్యాయవాది మెండు రాజమల్లు, వేముల మధుకర్, దూదిపాల రవి, లావుడ్యా రమేష్, మహేష్, హరి, దొడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## పాదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య గృహంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు ముందుగా వీరయ్యను శాలువతో సన్మానించి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భగవద్గీతను బహుకరించారు. అనంతరం కేక్ కట్ చేయించి ఆయనకు తినిపించారు. రాబోయే రోజుల్లో డీసీసీ అధ్యక్షులు వీరయ్య ఆధ్వర్యంలో జిల్లాలో 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని కోరుతున్నన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.



## సమస్త జీవ రాశుల మనుగడకు

# మొక్కలు.. చెట్లే.. ఆధారం

- పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. పర్యావణం మనల్ని రక్షిస్తుంది
- మన వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- సత్తుపల్లి మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య
- 97వ రోజు చేరిన ప్రకృతి హరిత దీక్ష
- కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ కాలనీలో కదంబ మొక్కను నాటిన వెంకట పుల్లయ్య



**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

సమస్త జీవ రాశుల మనుగడకు మొక్కలు.. చెట్లే.. ఆధారమని, పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. పర్యావణం మనల్ని రక్షిస్తుందని, పర్యారణానికి కాపాడటానికి.. మన వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సత్తుపల్లి మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అన్నారు. సమాజ హితం కోసం సంగం వెంకట పుల్లయ్య చేపట్టిన ప్రకృతి హరిత 97వ రోజుకు చేరింది. దీక్షలో భాగంగా సోమవారం ఉదయం కల్లూరు మండల పరిధిలోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ కాలనీలో గల.. శ్రీ వేంటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో.. కంపెనీ సివిల్ మేనేజర్ రఘునాథ బాబు, జే.ఈ (ఆటోమొబైల్స్) అప్పారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి సమక్షంలో ఒక కదంబ మొక్కను నాటారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. పర్యావణాన్ని తన వంతు బాధ్యతగా.. ప్రతి రోజూ కనీసం ఒక మొక్కను నాటాలని సంకల్పంతో ప్రకృతి హరిత దీక్ష తీసుకొని మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట పుల్లయ్య కుటుంబ సభ్యులు విజయ లక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీ రఘురామ్, తేజ, కంపనీ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత.. కుటుంబ సభ్యులతో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా.. ఉత్తర ద్వార దర్శనం చేసుకుని.. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటి ఒక సంవత్సరంపాటు పెంచితే.. అవి చెట్లుగా.. వాటి జీవిత కాలం ఆక్సీజన్, ఆవాసాలు, ఆహారం,వర్షాలు కురవడం, వాతావరణంలోని కాలుష్యం తగ్గించి స్వచ్ఛమైన గాలిని అందించి .. మానవునితో పాటు అన్ని జీవరాసులకు అనువైన.. వాతావరణం ఏర్పడి..వాటి మనుగడ కాపాడబడుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ.. తమ పుట్టిన రోజు పెండ్లి రోజు లేదా ప్రత్యేకమైన రోజుల్లో మొక్కలు నాటాలని కోరారు.



# వర్క్ షాప్‌లో నూతన సంవత్సర వేడుకలు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్, ఆధ్వర్యంలో టీబిజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, కేక్ కట్ చేసారు. కేక్‌ను వర్క్‌షాప్ ఉద్యోగులందరికి ఇవ్వడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ జీవితంలో కొత్త ఆశలు, విజయం, ఆరోగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని, గత బాధలను మరచి ఆనందంతో, సంతోషంతోను, రక్షణతో పనిచేస్తూ మనకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ కొత్తగూడెం ఏరియాను ముందు వరుసలో నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కొత్త సంవత్సరం మనలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆశిస్తున్నామన్నారు. భగవంతుడు ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ, ఉద్యోగులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, డి.ఎల్.ఆర్ కార్మికులకు, నాయకులకు కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ బోడ శంకర్, ఏ.ఉపేందర్ బాబు, ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాషా,సెంట్రల్ కమిటీనెంబర్ పొదిల శ్రీనివాస్, వై.రవి, తిమోతి, రమేష్, భానుచందర్, యాకుబుద్దీన్, సామ్యూల్ సుధాకర్, వేణు, రాజ్ కుమార్, అల్లి.విల్సన్, ఐమన్స్, వై ఈశ్వరరావు, పి.ఆర్సి రెడ్డి, కె.వి.రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, గిరిబాబు, సి.హెచ్ దేవేందర్, రూపట్ కుమార్, జయరాజ్, పద్మవతి, కొప్పుల కుమార్ సమ్మయ్య, ఖాజ పాష, జి.దుర్గ ప్రసాద్, కరుణాకర్, హరీష్, కాసర్ల మోహన్, ఎండి రహీం, శ్రీహరి, కోటేశ్వ రరావు, చందులాల్, రాజయ్య, సత్య శివరాం, సత్యనారాయణ, బిల్లా.కృష్ణారావు, ఎస్‌కే రియాజ్, శ్రీమన్నారాయణ, బి.గోపాల్, టిఆర్ ఎస్ రాజు, సమ్మయ్య, ప్రకాష్. శ్రీకాంత్ శర్మ, రజిత, చరిత వాసంతిక, లత, ఆల్ ట్రేడ్ అప్రెంటీస్, వర్క్ షాప్ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేశారు.



## జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు 23 జిల్లాల్లో వర్చువల్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్యాట్రన్ ఇన్ చీఫ్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ జస్టిస్ పి.నవీన్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జి.రాదారాణి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అదారికి మెంబర్ సెక్రెటరీ ఎస్.గోవర్ధన్ రెడ్డి ఈ న్యాయ సేవాధికార సంస్థలను ఆవిష్కరించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన న్యాయ సేవాధికార సంస్థ శిలాఫలకాన్ని ప్రారంభించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల వారు కూడా ఈ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సత్వర న్యాయం, ఉచిత న్యాయం అందించబడుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఎం శ్యాంశ్రీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు తీసుకున్న జి భానుమతి, ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా,అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఏ నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ బి రామారావు, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే దీప, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనుబ్రోలు రాంప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు మునిగడ వెంకటేశ్వర్లు, శరత్ షహమీర్,ఎం.డి. సాదిక్ పాషా, కన్నేకంటి శ్రీధర్, ఆర్తి మక్కడ్, గాదె సునంద, ఏజిపి ఏపూరి బాబురావు, పిపీలు పోసాని రాధాకృష్ణ మూర్తి, కే.రామారావు, పీ.వి.డి.లక్ష్మి, సీనియర్ న్యాయవాదులు రమేష్ కుమార్ మక్కడ్, జలసూత్రం శివరాం ప్రసాద్, జీవీకే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## కూలీలతో వరి నాట్లు వేసిన తాటి

### కూలీలను ఉత్సాహపరిచారు

**శామ్, జనవరి02(కెరటం ప్రతినిధి)**



తాటి వెంకటేశ్వర్లు పరిచయం అక్కరలేని పేరు. రెండు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్‌గా కూడా పనిచేశారు. అయినా ఇసుమంత కూడా గర్వం ఉండదు. ప్రజలే దేవుళ్ళు అనుకుంటారు. ఆయన ప్రయాణంలో ఏ చిన్న సందర్భం ఎదురైనా వెంటనే అందులో పరకాయ ప్రవేశం చేస్తారు. ప్రజలతో సరదాగా మాటా మంచి ఏర్పరుచుకుంటారు. సోమవారం అలాంటి సన్నివేశం ములకలపల్లి మండలంలో చోటుచేసుకుంది. సీతారాంపురం గ్రామంలో రోడ్డు పక్కన వరి నాట్లు వేస్తున్న కూలీలను చూసిన తాటి ఉండబట్టలేక కారు దిగి కూలీల దగ్గరకు వెళ్ళారు. వారితో మాట్లాడుతూనే వారి పనిలో పాలుపంచుకుని నారు కట్టలు మోయడం, వరి నాట్లు వేయడం చేసి కూలీలను ఉత్సహపరిచారు.నిత్యం ప్రజల్లో ఉండి తలలోనాలుకలా కలిసే తాటి వరి నాట్లు వేయడం చూసిన కూలీలు అబ్బుర పడ్డారు.